వైఎస్సార్‌సీపీతోనే ప్రజా సంక్షేమం


కదిరిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


తనకల్లు ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేస్తున్న నాయకులు


గాండ్లపెంటలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

పుట్టపర్తి టౌన్: వైఎస్సార్‌సీపీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డీఎస్ కేశవరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుకొన్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగనన్న పేదల కోసం సంక్షేమ పథకాలు అమలుచేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినప్పటికీ జగనన్నను ప్రజల నుంచి ఎవరూ దూరం చేయలేరన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్న మరోసారి సీఎం కావడం తథ్యమన్నారు. నియోజకవర్గం అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: మండల కేంద్రంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి స్థానిక వైఎస్సార్ కూడలివద్ద గల దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, మాజీ మండల కన్వీనర్ బాబాఫకృద్దీన్, గ్రామకన్వీనర్ వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీరాములు, కిష్టా, చెన్నకృష్ణారెడ్డి, రామచంద్ర, బుల్లెట్ బాబా, షరీఫ్, చిన్నగంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ అనిత, బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు,మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి కేక్ కట్ చేశారు. సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా రైతు విభాగం కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, మైనార్టీ విభాగం కార్యదర్శి నజీర్, జేసీఎస్ కన్వీనర్ షమీవుల్లా, సీనియర్ నాయకులు కల్లిపల్లి శ్రీనివాసులు, ఎంపీటీసీ బాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, రామాంజనేయులు, హైటెక్ రమణ, టెంపుల్ మాజీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, మైనార్టీ నాయకులు బావాఖాన్, మహమ్మద్ రఫీ, మాజీ ఎంపీటీసీ రమణ, ఖాసీం, హనుమంతురెడ్డి, దొడ్డెప్ప, శేఖర్‌రెడ్డి, బాబూరెడ్డి పాల్గొన్నారు.

కదిరి టౌన్: వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం కదిరి సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అందరు ఏకమై మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. మాజీ సమన్వయకర్త ఎస్ఎండి ఇస్మాయిల్,వైఎస్సార్‌సీపీ నాయకులు పరికి సాధిక్‌బాషా,సాదత్ అలీఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు జిలాన్ జగన్‌యాదవ్, గంగాధర్, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తనకల్లు: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత కార్యాలయం ఆవరణలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు భక్తవత్సలరెడ్డి, సానే జనార్దన్ రెడ్డి, సంజీవురెడ్డి దేశాయ్ తదితరులు స్థానిక 30 పడకల ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారి ముబీషీరా చేతుల మీదుగా రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మండల అగ్రీ బోర్డు చైర్మెన్ కొండా మల్లికార్జున, ఎంపీటీసీ హిమధర్‌రెడ్డి, సర్పంచ్ కృష్ణారెడ్డి, నాయకులు అశోక్‌రెడ్డి, మండ్లిపల్లి భాస్కర్ రెడ్డి, సూరి, వినోద్‌కుమార్, సమరసింహారెడ్డి, నరేంద్ర, విజయ్‌కుమార్, షామీర్, మాపీరా, అబ్దుల్, సుధాకర్, మాధవరెడ్డి, శంకర్‌రెడ్డి, లక్ష్మీపతి, రమణారెడ్డి, బాబ్‌జాన్, ఇమాంసాబ్, వనం జయారెడ్డి, రమేష్‌నాయక్, నాగభూషణ, యశ్వంత్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండల కేంద్రంలోని వైఎస్ఆర్ కూడలి వద్ద వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి, బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ జడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు, జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ పుల్లారెడ్డి, మాజీ డైరెక్టర్‌లు మేకల నరసింహులు, పురుషోత్తంరెడ్డి, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ డిస్పెన్సర్ అందజేత

పుట్టపర్తి రూరల్: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెప్మా అధ్యక్షురాలు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి సాయిలీలారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నిరాశ్రయుల వసతిగృహానికి వాటర్ డిస్పెన్సర్‌ను అందజేశారు. వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. క్రాంతి సొసైటీ, బ్రాహ్మణి సొసైటీ ఆధ్వర్యంలో మెప్మా సహకారంతో కార్యక్రమాలు జరిగాయి. క్రాంతి సొసైటీ అధ్యక్షులు శ్రీరామ్‌రెడ్డి, అనసూయమ్మ, మెప్మా డీపీఎం యంపీ శ్రీనివాస్ రెడ్డి, సీఎం రమాదేవి, సీఈఓలు ఆదినారాయణ, ధరణి తదితరులు పాల్గొన్నారు.


నిరాశ్రయుల కేంద్రానికి వాటర్ డిస్పెన్సరీని అందిస్తున్న దృశ్యం


పుట్టపర్తిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు


నల్లచెరువులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

జగనన్నకే పట్టం కడదాం

చెన్నేకొత్తపల్లి: సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి రెండో పర్యాయం జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని మండల కన్వీనర్ నర్శిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన గంగినేపల్లి, గంగినేపల్లి తండాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ ఎం.గోవిందరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు డోలా రామచంద్రారెడ్డి, గంగినేపల్లి, గంగినేపల్లి తాండా సర్పంచ్‌లు శాంతమ్మ, నవీనాబాయి, నాయకులు నారాయణస్వామి ప్యాదిండి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ దాసునాయక్, శ్రీకాంత్, మురళీనాయక్, శివయ్య,నాగరాజు, సుధాకర్ పాల్గొన్నారు.


రామగిరి మండలం పి.కొత్తపల్లిలో ఎన్నికల ప్రచారం

రామగిరి: పేరూరు, పి.కొత్తపల్లి, ఏడుగురాకులపల్లి, దుబ్బార్లపల్లి గ్రామాల్లో మంగళవారం వైఎస్సార్‌సీపీ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ జనార్దన్, సర్పంచ్ రాజేషు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఐదేళ్లలో జగనన్న అమలు చేసిన పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కేసీ మల్లికార్జున, నారాయణరెడ్డి, పల్లినారాయణ, బాలరాజు, జయచంద్ర, రామకృష్ణ పాల్గొన్నారు. మండల కన్వీనర్ కత్రా హనుమంతరెడ్డి, ఎంపీపీ మీనుగనాగమ్మ, జెడ్పీటీసీ నాగార్జున, సర్పంచ్ మీనుగనాగరాజులు పలు పంచాయతీల్లో ఎన్నికల ప్రచార నిర్వహించారు.

కనగానపల్లి: నరసంపల్లి గ్రామంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, వైస్ ఎంపీపీ నాగరాజు, ఎంపీటీసీ దాదాఖలందర్, నాయకులు రమణారెడ్డి, పెద్దిరెడ్డి, ఎర్రిస్వామి, రామలింగారెడ్డి, రాజన్న, ముత్యాలు, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల సంక్షేమమే లక్ష్యం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- ధన్వంతరి, త్యాగరాజ సంగీత కళాక్షేత్రం ప్రారంభం


ధన్వంతరి ఆలయం, త్యాగరాజ సంగీత కళాక్షేత్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి


గుర్తింపు కార్డులు ఇస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

ధర్మవరం: భారతదేశ సంస్కృతి, సంప్రదాయాల్లో నాయీబ్రాహ్మణుల పాత్ర ఎంతో కీలకమని, వారి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎల్‌సీకేపురంలో ధన్వంతరి, త్యాగరాజ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన ధన్వంతరి, త్యాగరాజ సంగీత కళాక్షేత్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆలయ ఏర్పాటు కోసం దివంగత సీఎం డాక్టర్ వైఎస్సార్‌తో మాట్లాడి ఎల్‌సీకేపురంలో స్థలాన్ని కేటాయించామన్నారు. ఆ తర్వాత ఇన్నాళ్లకు ఆలయాల నిర్మాణం పూర్తవడం ఆనందంగా ఉందన్నారు. జగనన్న రాష్ట్రంలోని ప్రముఖ ఆలయ పాలకమండళ్లలో సభ్యులుగా నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పించారన్నారు. బార్బర్ షాపులు ఉన్న ప్రతి ఒక్కరికీ జగనన్న చేదోడు ద్వారా ఏటా రూ.10 వేలు అందించడంతో పాటు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. దీంతోపాటు నాయీ బ్రాహ్మణులకు గుర్తింపు కార్డులను మంజూరు చేశామని, తద్వారా ప్రభుత్వం నుంచి ప్రతి పథకం పొందే వీలుందన్నారు.

కుసంస్కారి చంద్రబాబు

గతంలో చంద్రబాబు న్యాయమైన కోర్కెలు అడిగేందుకు వెళ్లిన నాయీ బ్రాహ్మణులను తోకలు కత్తిరిస్తానంటూ అవమానించడం ఆయన కుసంస్కారానికి నిదర్శనమని ఎమ్మెల్యే విమర్శించారు. టీడీపీ హయాంలో ఒకరికో ఇద్దరికో కమీషన్ల ప్రాతిపదికన పనిముట్లు ఇచ్చి నాయీ బ్రాహ్మణులను దారుణంగా మోసం చేశారన్నారు. నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ పట్టణంలో ధన్వంతరి, త్యాగరాజ సంగీత కళాక్షేత్రాన్ని నిర్మించాలని 40 ఏళ్లుగా ప్రయత్నిస్తున్నామన్నారు. కేతిరెడ్డి స్థలంతో పాటు ఆలయ నిర్మాణానికి సహకారం అందించడం సంతోషకరమన్నారు. రానున్న ఎన్నికల్లో నాయీ బ్రాహ్మణుల సంపూర్ణ సహకారం వైఎస్సార్‌సీపీకే ఉంటుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్లు మేడాపురం వెంకటేశ్, గోరకాటి పురుషోత్తంరెడ్డి, చింతా యల్లయ్య, సీనియర్ నాయకులు చాంద్‌బాషా, ఉడుముల రాము, రాయపాటి రామకృష్ణ, ఎస్‌పీ బాషా, ఆలయ కమిటీ అధ్యక్షులు మాల్యవంతం రామచంద్ర, ఉపాధ్యక్షుడు శివరాం, ఆంజనేయులు, సాయి, మాల్యవంతం చలపతి, ఈశ్వరయ్య, తిరుపతయ్య, శ్రీనివాసులు, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

'మున్సిపల్ నిధులు ఇవ్వలేం'

పుట్టపర్తి రూరల్: ఎన్నికల ఖర్చు కోసం పురపాలక సంఘం నిధులు కేటాయించలేమంటూ పుట్టపర్తి కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. మంగళవారం చైర్మన్ తుంగ ఓబులపతి అధ్యక్షతన, కమిషనర్ అంజయ్య ఆధ్వర్యంలో అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సాధారణ నిధుల నుంచి రూ. 20 లక్షల ఎన్నికల ఖర్చు కోసం సంబంధిత అధికారులు పెట్టిన అంశాన్ని వారు తిరస్కరించారు. మున్సిపాలిటీకి పన్నుల రూపేణా రావాల్సిన ఆదాయం సక్రమంగా రాలేదన్నారు. నిధుల కొరతతో మున్సిపాలిటీ పరిధిలో పరిష్కరించాల్సిన సమస్యలు ఉన్నాయన్నారు. ఇటువంటి తరుణంలో ఎన్నికల కోసం నిధులు ఎలా ఇవ్వగలమని ప్రశ్నించారు. ఏఈ స్వాతిని కమిషనరేట్‌కు సరెండర్ చేయాలని మున్సిపల్ కమిషనర్ చైర్మన్‌తో పాటు సభ్యులు డిమాండ్ చేశారు. కౌన్సిలర్లు సాయి గీత, సూర్య గౌడ్, చెరువు భాస్కర్ రెడ్డి, రత్నప్ప పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కంటిపై అశ్రద్ధ వద్దు

ధర్మవరం అర్బన్: కంటి విషయంలో అశ్రద్ధ వహించరాదని రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ నరసింహులు పేర్కొన్నారు. స్థానిక ఎస్‌బీఐ కాలనీలోనున్న మధు కంటి ఆసుపత్రిలో మంగళవారం ప్రపంచ నీటి కాసుల వ్యాధి వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కంటి సమస్య ఉన్నవారు, కంటి శుక్లం, నీటి కాసులవ్యాధి తదితర వ్యాధులకు ఎప్పటికప్పుడు వైద్యం చేయించుకోవాలని తెలిపారు. అనంతరం పలువురికి కంటి పరీక్షలను నిర్వహించి నీటి కాసుల వ్యాధిని గుర్తించారు.

నేడు రామగిరిలో ఎమ్మెల్యే పర్యటన

రామగిరి: రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాస్‌రెడ్డి బుధవారం మండల కేంద్రంలో పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కత్రా హనుమంతరెడ్డి, సర్పంచ్ నాగరాజు తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగే వైఎస్సార్ చేయూత కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

17 నుంచి ఉచిత కంప్యూటర్ శిక్షణ

బత్తలపల్లి: ధర్మవరంలో ఈ నెల 17 నుంచి విశ్వదీప సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు విశ్వదీప సేవా సంఘం సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం బత్తలపల్లిలో వారు విలేకర్లతో మాట్లాడుతూ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కోళ్లమొరం చంద్రశేఖర్‌రెడ్డి తల్లిదండ్రులైన కోళ్లమొరం సంజీవరెడ్డి, దివంగత నారాయణమ్మ జ్ఞాపకార్థం 12 ఏళ్ల నుంచి ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నారన్నారు. ఫౌండర్ కోళ్లమొరం చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షులు గాజుల సురేష్, కార్యదర్శి దేవరకొండ చంద్ర, లక్ష్మీనారాయణ, టీసీ శేఖర్ రెడ్డి, రఘు పాల్గొన్నారు.

అనుమానాస్పద వ్యక్తులపై నిఘా

పుట్టపర్తి టౌన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెట్టినట్లు అర్బన్ సీఐ కొండారెడ్డి పేర్కొన్నారు. సిబ్బందితో కలసి ప్రశాంతినిలయంతో పాటు పుట్టపర్తి పట్టణంలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టణంలో దేశ విదేశాలకు చెందిన వ్యక్తులు సంచరిస్తూ ఉంటారని, దీంతో ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

పుట్టపర్తి: బుక్కపట్నంలో జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల టెన్త్ విద్యార్థినులకు చెన్నకేశవ స్వామి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ రమాదేవి, ట్రస్టు అధ్యక్షుడు, కేశాపురం పాఠశాల ఉపాధ్యాయుడు చెన్నక్రిష్టారెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహిద్దాం

పుట్టపర్తి అర్బన్: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహిద్దామని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ తహసీల్దార్‌లకు సూచించారు. మంగళవారం ఈవీఎం ద్వారా ఓటు వేయడం, అభ్యర్థుల నామినేషన్లు, సువిధ యాప్, నామినేషన రుసుం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, నామినేషన్ల ఉపసంహరణ, పరిశీలన, పోస్టల బ్యాలెట్, వాహనాల అనుమతులు, అభ్యర్థులు ఇచ్చే ప్రకటనల అనుమతి, రూట్, సెక్టార్ పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. తహసీల్దార్లు వేణుగోపాల్, నాగభూషణ, ధర్మరాజు, టీపీఓ స్వాతి, డీటీలు రమాకాంతరెడ్డి, భారతి, ఖాజాబి, ఈడీటీ నరసింహులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

నల్లచెరువు: బొమ్మిరెడ్డిపల్లిలో రూ.35 లక్షలతో సీసీరోడ్డు పనులకు మంగళవారం సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కోడి పందెంరాయుళ్ల అరెస్ట్

ఎన్‌పీకుంట: మూలపల్లి పరిసరాల్లో మంగళవారం సాయంత్రం కోడి పందెం ఆడుతున్న 10 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 2 కోడిపుంజులు, రూ.4,600 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కె.శ్రీధర్ తెలిపారు.

అన్ని రంగాల్లో మహిళల రాణింపు

ధర్మవరం అర్బన్: నేటి సమాజంలో మహిళలే అన్ని రంగాల్లో రాణిస్తున్నారని నాబార్డు డీఎం అనురాధ, ఏఎఫ్ ఎకాలజీ సంస్థ కోఆర్డినేటర్ రిజ్వానా తెలిపారు. పట్టణంలో మంగళవారం సాయిబాబా కళ్యాణమండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. సీడీపీఓ లక్ష్మి, న్యాయవాది సుమలత తదితరులు పాల్గొన్నారు.

తలుపుల: మండల కేంద్రంలోని ఆర్డీటీ కార్యాలయంలో మంగళవారం ఆర్‌డీ శాంతమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఎస్ఓ మోహనమ్మ, ఏటీఎల్ లక్ష్మన్న, హెడ్‌కానిస్టేబుల్ నల్లప్ప పాల్గొన్నారు.

తాగునీటి పైపులైను ఏర్పాటు

బత్తలపల్లి: మండలంలోని ఐదు గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా చర్యలు చేపడతున్నారు. దంపెట్ల–ఓబుళాపురం గ్రామాల మధ్య దాదాపు 600 మీటర్లు పొడవు సత్యసాయి తాగునీటి పథకం పైపులైన్ లీకేజీ వల్ల ఓబుళాపురం, చిన్నేకుంటపల్లి, వరదాపురం, విశ్వనాథపురం, సంగాల గ్రామాలకు సత్యసాయి నీరు సరఫరా కావడంలేదు. దీంతో వేసవిలో మంచి నీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రోత్సాహంతో బత్తలపల్లి ఎంపీపీ బగ్గిరి త్రివేణి, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి ఆధ్వర్యంలో కొత్తగా సత్యసాయి తాగునీటి పైపులైన్ వేయిస్తున్నారు.

పాముకాటుతో రైతు మృతి

పుట్టపర్తి టౌన్: బుక్కపట్నం మండలం లింగప్పగారిపల్లిలో పాముకాటుతో రైతు మృతి చెందాడు. వివరాలు..గ్రామానికి చెందిన రైతు చంద్రప్ప (44) మంగళవారం సాయంత్రం తన వేరుశనగ పొలంలో స్ప్రింక్లర్ పైపులు మార్చేందుకు వెళ్లగా పాము కాటేసింది. వెంటనే అతడిని సత్యసాయి జనరల్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. బుక్కపట్నం ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ రమణయ్య రైతు మృతిపై సంతాపం తెలిపారు.

క్లుప్తంగా

ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవ్వండి


మాట్లాడుతున్న ఆదినారాయణరెడ్డి

ఎన్‌పీకుంట: వచ్చే ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారులు సన్నద్ధమవ్వాలని ఏడీఏ సత్యనారాయణ ఆదేశించారు. మంగళవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మండల ఆర్బీకే చైర్మన్ ఆదినారాయణరెడ్డి, ఏఓ లోకేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రబీలో బోరుబావుల కింద సాగు చేసిన వేరుశనగ పంటకు విత్తన కాయలను క్వింటా రూ.6,377 తో ఆర్బీకే ద్వారా కొనుగోలు చేస్తామని, రైతులు ఆయా ఆర్బీకేల్లో సంప్రదించాలని సూచించారు. వాటర్‌షెడ్ చైర్మన్ బయారెడ్డి, ఏఈఓ శిరిషా, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభం


సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి

కదిరి అర్బన్: మల్లయ్యగారిపల్లి నుంచి కారెడ్డిపల్లి, కొత్తపల్లికి రూ.120 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును మంగళవారం ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో దశాబ్దాలుగా రోడ్డు సౌకర్యం నోచుకోని గ్రామాలకు సైతం సీసీ రోడ్డు వేశామన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా 135 గ్రామాలకు అప్రోచ్ రోడ్లు వేసినట్లు పేర్కొన్నారు. ఈ రోడ్లపై నేడు 108, 104 వాహనాలు కూడా మారుమూల గ్రామాలకు వచ్చి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. కులం, మతం, పార్టీ చూడకుండా ముఖ్యమంత్రి పాలన చేస్తున్నారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ


ట్యాబ్‌లు అందిస్తున్న దృశ్యం

నల్లచెరువు: దేవిరెడ్డిపల్లి వద్దనున్న ఏపీ మోడల్ స్కూల్లోని 8వ తరగతి విద్యార్థులకు మంగళవారం పిన్సిపల్ రాణాప్రతాప్ నాయక్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు జెడ్పీటీసీ అనిత, బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య భారం కాకూడదనే జగనన్న అమ్మ ఒడి, నాడు–నేడు, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద వంటి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. జిల్లా రైతు విభాగం కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, కల్లిపల్లి శ్రీనివాసులు, బావాఖన్, ఉత్తన్న, పోలం సూర్యశేఖర్‌రెడ్డి, రామాంజనేయులు, రమణ, ఖాసీం పాల్గొన్నారు.

చెన్నకేశవ, పోతలప్ప స్వామి ఉత్సవాలు ప్రారంభం

పుట్టపర్తి టౌన్: పెద్దకమ్మవారిపల్లిలో చెన్నకేశవ, పోతలప్ప స్వామి ఉత్సవాలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం జ్యోతులు, బోనాలు డప్పు వాయిద్యాల మధ్య ఎలవగం పను పోతలప్ప స్వామి ఆలయం వరకూ ఊరేగించారు. పోతులరాజులు సంప్రదాయ దుస్తులతో ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా , చెన్నకేశవ, పోతలప్పస్వాములను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేపట్టారు. మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుంచి పుట్టపర్తికి చేరుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వాములను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే చేయూత


బాధిత రైతులకు నగదు అందిస్తున్న దృశ్యం

రామగిరి: పెనుబోలులో లక్ష్మిరెడ్డి, రామన్న అనే రైతులకు చెందిన గడ్డివాములు సోమవారం రాత్రి అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రూ.40వేల ఆర్థిక సాయం ప్రకటించారు. ఆ మొత్తాన్ని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు మంగళవారం బాధిత రైతులకు అందించారు. మండల కన్వీనర్ కత్రాహనుమంతరెడ్డి, సర్పంచ్ చెన్నకేశవరెడ్డి, మండల ఎన్నికల ఇన్‌చార్జ్ జనార్దన్, రమేష్‌రెడ్డి, సంతోష్‌కుమార్, శంకరయ్య పాల్గొన్నారు.

పారదర్శకంగా సేవలు అందించాలి


తాడిమర్రి మీ సేవా కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్‌డీఓ శివారెడ్డి

తాడిమర్రి: మీసేవా కేంద్రాల్లో ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని ధర్మవరం డీఎల్‌డీఓ శివారెడ్డి మీ సేవా కేంద్రం నిర్వహకులకు సూచించారు. స్థానిక మరవపల్లి రహదారి సమీపంలో ఉన్న మీ సేవా కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందిస్తున్న కుల, ఆదాయం, వన్‌బీ, అడంగల్ తదితర సేవలను సక్రమంగా అందించాలన్నారు. అలాగే ధ్రువపత్రాల జారీ కోసం ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే వసూలు చేయాలని ఆయన తెలిపారు.

ప్రభుత్వం చేసిన మేలును వివరించండి


పోస్టర్లు చూపుతున్న నాయకులు, బూత్ కమిటీ సభ్యులు

బత్తలపల్లి: ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును వివరించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి బూత్ కమిటీ సభ్యులకు సూచించారు. మంగళవారం మండలంలోని బూత్ కమిటీ సభ్యులతో 'నేను సిద్ధం–నా బూత్ సిద్ధం' సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు గ్రామంలోని ఐదారు ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును వారికి వివరించి, వారి ఓట్లు పడేలా చూడాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం


వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్న మాజీ ఎంపీటీసీ సభ్యుడు నారాయణస్వామి

ముదిగుబ్బ: మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాల లబ్ధిపై మహిళలతో ఆరా తీశారు. జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా గేట్ కొట్టాలకు చెందిన హబీబ్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో వైద్య ఖర్చుల కోసం వెంకటకృష్ణారెడ్డి రూ.25 వేలు ఆర్థికసాయం అందించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి

ఈ సందర్భంగా టీడీపీకి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు నారాయణస్వామితో పాటు కుటుంబ సభ్యులు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరు నారాయణరెడ్డి, కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, నాయకులు చంద్రాయుడు, కసిరెడ్డి కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్, లోకేశ్వర్‌రెడ్డి, రామకృష్ణ, సేవే నాయక్, కిరణ్‌మోహన్‌రెడ్డి, మణిచంద్ర, కుళ్లాయప్ప ఉన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

గాండ్లపెంట/ నల్లమాడ : గాండ్లపెంట మండలం రెక్కమాను గ్రామ సచివాలయం, నల్లమాడ మండలం దొన్నికోట పంచాయతీ కార్యాలయంలో మంగళవారం వైద్యాధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, సర్పంచ్ రాగినేని సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

16న జాతీయ మెగా లోక్ అదాలత్

ధర్మవరం అర్బన్: ఈనెల 16న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి తెలిపారు. ధర్మవరం కోర్టులోని ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్జి గీతావాణి మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను నిర్వహించనున్నామని తెలిపారు. పోలీసులు, కక్షిదారులు, న్యాయవాదులు, బ్యాంకు రుణం పెండింగ్ ఉన్నవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి